క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానం చేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ మోడల్ ప్రైమెరీ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు జి. గంగాధర, ఉపాధ్యాయులు రామాంజనేయులు, వై.దివ్యలను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు సన్మానించారు. సోమనాథ్‌గౌడ్, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

సజావుగా ప్రవేశ పరీక్ష

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలోని ఏపీ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష మంగళవారం సజావుగా జరిగింది. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా ఆరోతరగతిలో 60 మంది దరఖాస్తు చేసుకోగా 53 మంది, ఏడో తరగతిలో 43 మందికి గానూ 20 మంది, 8వ తరగతిలో 31 మందికి గానూ 30 మంది, 9వ తరగతిలో 32 మందికి గానూ 27 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 166 మంది దరఖాస్తు చేసుకోగా 130 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ పద్మజాదేవి తెలిపారు.

నీటి సరఫరా సక్రమంగా చేయండి

ఉరవకొండ రూరల్: నీటి సరఫరా సక్రమంగా చేయాలని పట్టణంలోని పాత బళ్లారి రోడ్డు ప్రాంత నివాసులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తెచ్చారు. మంగళవారం వారు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయానికి చేరుకొని సమస్యను విన్నవించారు. తాగడానికి, ఇంటి అవసరాలకు కొళాయి నీరే ఆధారమన్నారు. నీటిని కొనాల్సిన పరిస్థితి వచ్చిందని కాలనీవాసులు తెలిపారు.

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత

కూడేరు: కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుండడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం కూడేరు బస్టాండ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో 'కార్పొరేట్లకు వరాలు..పేదలకు శాపాలు– దారి తప్పిన కూటమి ఏడాది పాలన' బుక్‌లెట్లను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమూర్తి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి కరీం సాబ్, మండల నేతలు వెంకటేశులు, మల్లికార్జున, లక్ష్మీదేవి, అక్కులప్ప పాల్గొన్నారు.

మహిళా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ

గుమ్మఘట్ట: మండలంలోని మహిళా సర్పంచులకు డివిజన్ స్థాయి లో ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ మంగళవారం తెలిపారు. 2024–25 సంవత్సరానికి ఆర్‌జీఎస్ఏపై ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 26 నుంచి 28 వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి



కమిషనర్‌తో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వంశీతో నాయకులు మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ స్థలాన్ని పరిశీలించి, అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, పట్టణ కన్వీనర్ సుధీర్, అధికార ప్రతినిధి శ్రీనివాసులు, కౌన్సిలర్లు పరమేశ్వరప్ప, లక్ష్మన్న, కోఆప్షన్ మెంబర్ మారుతి, నాయకులు బిక్కి హరి, సురేష్, షేక్షా, టైలర్ శీన, సూరి, మంజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సందేహాల నివృత్తికి కమిటీ నియమించాలి



ఎంపీడీఓకు వినతి పత్రం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

ఉరవకొండ రూరల్: సచివాలయ ఉద్యోగుల సందేహాల నివృత్తికి బదిలీల ప్రక్రియలో భాగంగా కమిటీని నియమించాలని కోరుతూ ఉరవకొండ మండల సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ రవిప్రసాద్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. ప్రత్యేక సర్వీస్ రూల్స్‌ను వెంటనే కల్పించి, సకాలంలో పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అహ్మద్, మండల అధ్యక్షుడు విజయ్, మండల సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు పన్నమ్మ, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు షేక్ షఫీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి..ప్రశ్నార్థకం

- పంచాయతీలకు అందని 15వ ఆర్థిక సంఘం నిధులు
- నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు



నింబగల్లులో డ్రెయినేజీ వ్యవస్థలేక రోడ్డుపై నిలిచిన మురుగునీరు



చిన్నముష్టూరులో మురుగునీరు ఇలా..

ఉరవకొండ: కూటమి ప్రభుత్వం వ్యవస్థల నిర్వీర్యమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. గ్రామాభివృద్ధికి దోహదపడే గ్రామ సచివాలయ వ్యవస్థను ఇప్పటికే నిర్వీర్యం చేసింది. వ్యవసాయ రంగం కుదేలయ్యేలా చేసింది. తాజాగా గ్రామ పంచాయతీలను నాశనం చేసేందుకు కంకణం కట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు పంచాయతీలకు ఇవ్వకుండా నిలిపివేయడంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పడకేసింది.

ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో 243 పంచాయతీలు ఉన్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ. 1.80 కోట్లు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఈపరిణామం ప్రజల్లో విమర్శలకు తావిస్తోంది. ఆర్థిక సంఘం నిధుల కోసం పంచాయతీల పాలకులు ఎదురుచూస్తున్నారు.

నిధుల కోసం పంచాయతీల ఎదురుచూపు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024–25 ఆర్థిక సంఘం నిధులు తొలివిడతగా 2024 నవంబర్‌లో కేంద్రం విడుదల చేసింది. రెండో విడత నిధులు రెండు నెలల క్రితం కేంద్రం విడుదల చేసినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు పైసా విదిల్చలేదు. ఈనిధులు రాష్ట్ర ప్రభు త్వం ఎప్పుడు విడుదల చేస్తుందా? అని సర్పంచులు ఎదరుచూస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు జరగడం లేదు. వీధుల్లో సరైన రహదారులు లేక మట్టి రోడ్ల పైనే గ్రామీణ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. పంచాయతీల్లో ఇంటి పన్ను సిబ్బంది జీతాలు, పారిశుధ్యం, విద్యుత్ దీపాల నిర్వహణకే సరిపోలేద న్న ఆరోపణలు ఉన్నాయి. పల్లెల అభివృద్ధిపై ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రజలు అంటున్నారు.

స్తంభించిన పనులు:

ఆర్థిక సంఘం నిధుల విడుదలలో ఆలస్యం కావడంతో గ్రామాల్లో పనులు ముందుకు సాగలేదు. ఆర్థిక సంఘం నిధులను టైడ్ ఇన్‌స్టాల్‌మెంట్, బేసిక్ ఇన్‌స్టాల్‌మెంట్ అని రెండు పద్ధతుల్లో జమ చేస్తారు. గ్రామంలో జనాభా ప్రాతిపదికన ఈనిధులు వస్తుంటాయి. పంచాయతీల్లో కొన్ని నిర్ణీత పనులకు 50 శాతం నిధులు, మిగిలిన నిధులు ఇతర పనులకు వినియోగిస్తుంటారు. సిమెంట్ రోడ్లు, డ్రైయినేజీ, తాగునీటి ట్యాంకుల్లో ఫిల్టర్ బెడ్లులలో ఇసుక మార్పిడికి ఇలా అనేక పనులకు నిధులు వెచ్చిస్తారు.

ఇంత నిర్లక్ష్యమా?



కేంద్రం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసి రెండు నెలలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా పంచాయతీ పాలన కుంటుపడేలా చేస్తోంది. నిధులు విడుదల చేయడంలో ఇంత నిర్లక్ష్యం సరికాదు.

– మీనుగ లలితమ్మ, సర్పంచ్, మేజర్ పంచాయతీ ఉరవకొండ

డిప్యూటీ సీఎం స్పందించాలి..



గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిత్యం ప్రసంగాల్లో ఉపన్యాసాలు ఇస్తుంటారు. అయితే ఇప్పటికి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదు దీనిపై డిప్యూటీ సీఎం స్పందించాలి. నిధులు విడుదల చేయకపోతే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది.

– మోనాలీసా, సర్పంచ్, మేజర్ పంచాయతీ, వజ్రకరూర్

నిధులు విడుదల కాగానే పనులు



15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు మంజూరు కాగానే పంచాయతీల్లో ముఖ్యమైన అభివృద్ధి పనులకు వినియోగిస్తాం. ఈనెలాఖరు లేదా జూలై మొదటి వారంలో నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది.

– రవిప్రసాద్, ఎంపీడీఓ, ఉరవకొండ

28న మెగా జాబ్ మేళా

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శివారు వాల్మీకినగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 28న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో దాదాపు పదికిపైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడాప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ అర్హత గల అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరుకావచ్చన్నారు. జాబ్ మేళాలలో పాల్గొనే అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రొఫైల్ లాగిన్ ద్వారా అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు సెల్: 9182920381లో సంప్రదించాలని కోరారు.

'అగ్రి' బాధితులకు న్యాయం చేయాలి

రాయదుర్గంటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. ఈ నెల 26న స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సమావేశానికి హాజరై, వెల్ఫేర్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీపీఐ నాయకులు అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, రాయదుర్గంశాఖ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, బీటీ గంగాధర్ పాల్గొన్నారు.

ఎరుకల సేవా సంఘం కమిటీ ఎన్నిక

ఉరవకొండ: పట్టణంలోని నియోజకవర్గ ఎరుకల సేవా సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం మండల కమిటీని మంగళవారం ఎంపిక చేశారు. నియోజకవర్గ సెక్రటరీగా ఓకే మహేంద్ర, మండల అధ్యక్షుడిగా వై.రాజు, ఉపాధ్యక్షుడిగా అశోక్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా రఘు, కార్యదర్శిగా ప్రసాద్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా సత్తి, కార్యవర్గ సభ్యుడిగా నెట్టికల్, వెంకటస్వామి, సలహాదారులుగా గంగిరెడ్డిని ఎంపిక చేశారు.

గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి

- వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో పలువురికి చోటు



కళ్యాణదుర్గం: పార్టీ పటిష్టత కోసం మరింత కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో చోటు లభించిన వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో పలువురికి చోటు కల్పిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. వివిధ హోదాల్లో పదవులు పొందిన వారు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కంబదూరు మండలం..

యూత్ వింగ్ రవి, మహిళా విభాగం ఉషారాణి, రైతు విభాగం శ్యామంత్‌రెడ్డి, బీసీ విభాగం తలారి రమేష్, ఎస్సీ సెల్ హెచ్.లింగమూర్తి, ఎస్టీ సెల్ ఆదెప్ప, మైనార్టీ సెల్ దూదేకుల బాబు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రవి విల్సన్, స్టూడెంట్ వింగ్ కేబీ మనోజ్‌కుమార్, పంచాయతీ రాజ్ విభాగం ఎస్.భాస్కర్, ఆర్టీఐ వింగ్ ఈ.నాగేంద్ర, వలంటీర్స్ వింగ్ హరిజన హరి, గ్రీవెన్స్ సెల్ చింతకాయల చిరంజీవి, వాణిజ్య విభాగం రఘునాథ్‌రెడ్డి, వీవర్స్ వింగ్ దిలీప్, వైఎస్సార్‌టీయూసీ రొట్టె మల్లేశు, అంగన్‌వాడీ వింగ్ ఈ.జ్యోతి, కల్చరల్ వింగ్ ఎరుకుల రమేష్, సోషల్ మీడియా వింగ్ హరిజన నాగార్జున, ఐటీ వింగ్ హరిజన పవన్, దివ్యాంగుల విభాగం రామాంజనేయులు, డాక్టర్స్ విభాగం వీరేంద్రస్వామి, మేధావుల ఫోరం కమ్మరి రామాంజనేయులు, బూత్ కమిటీ వింగ్ వేఘవేంద్ర కుమార్, పబ్లిసిటీ వింగ్ బోయ సోమశేఖర్.

కంబదూరు పట్టణం..

యూత్ వింగ్ నీలిచరణ్, మహిళా విభాగం మిరియాల దివ్య, రైతు విభాగం కావేటి గోవిందు, బీసీ సెల్ కుమ్మర గంగాధర్, ఎస్సీ సెల్ లోకేష్, ఎస్టీ సెల్ నాగన్న నాయక్, మైనార్టీ సెల్ ఐస్ ఖాజీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మనీషా, స్టూడెంట్ వింగ్ శ్రీకాంత్, పంచాయతీ వింగ్ కె.బసవరాజు, వలంటీర్స్ వింగ్ కావేటి నాగార్జున, గ్రీవెన్స్ వింగ్ ఫరూక్, వాణిజ్య విభాగం ఎస్.నాగరాజు, వీవర్స్ వింగ్ కురుబ హనుమంతరాయుడు, వైఎస్సార్‌టీయూసీ ఐస్‌బాబు, అంగన్‌వాడీ వింగ్ సుభాషిణి, కల్చరల్ వింగ్ జూలా హనుమంత రాయుడు, సోషల్ మీడియా వింగ్ హిందాద్, ఐటీ వింగ్ జూలా రామకృష్ణ.

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ..

యూత్ వింగ్ తలారి ఓం ప్రకాష్, మహిళా విభాగం అగ్రహారం లత, రైతు విభాగం గొల్ల గంగాధర్, బీసీ సెల్ పూజారి అనీల్, ఎస్సీ సెల్ గూబనపల్లి నాగరాజు, మైనార్టీ సెల్ తెస్తల్ జాకీర్, స్టూడెంట్ వింగ్ కురుబ నరేష్, పంచాయతీ వింగ్ పిట్టి గోపాల్, మున్సిపల్ విభాగం జెన్నె ఆనంద్, ఆర్టీఐ వింగ్ ఉమేష్ రెడ్డి, వలంటీర్స్ వింగ్ ఎస్.మోహన్ క్రిష్ణ, వీవర్స్ వన్నల చేతన్‌కుమార్, వైఎస్సార్‌టీయూసీ అన్వి సాయి చరణ్, పబ్లిసిటీ వింగ్ పీట్ల అజయ్.

కళ్యాణదుర్గం రూరల్ మండలం..

యూత్ వింగ్ యూ.మల్లికార్జున, మహిళా విభాగం సుగాలి లక్ష్మిదేవి, రైతు విభాగం వైఎస్ చిత్తయ్యస్వామి, బీసీ సెల్ బి.మోహన్, ఎస్సీ సెల్ లక్ష్మన్న, ఎస్టీ సెల్ నగేష్ నాయక్, మైనార్టీ సెల్ షేక్ జిలాన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ భాస్కర్ రెడ్డి, స్టూడెంట్ వింగ్ వాసు, పంచాయతీ వింగ్ కేసీ వెంకటేశులు గౌడ్, ఆర్టీఐ వింగ్ లోకేష్ నాయక్, వలంటీర్స్ వింగ్ హనుమంత రెడ్డి, గ్రీవెన్స్ వింగ్ డి.రామాంజనేయులు, వాణిజ్య విభాగం బసవరాజు, వీవర్స్ వింగ్ డి.శ్రీనివాసులు, వైఎస్సార్‌టీయూసీ వెంకటేశులు, అంగన్‌వాడీ వింగ్ ఆర్.పవిత్ర, లీగల్ సెల్ టి.రామాంజనేయులు, కల్చరల్ వింగ్ ఎం. తిప్పన్న, సోషల్ మీడియా వింగ్ చంద్ర, ఐటీ వింగ్ యోగేష్, దివ్యాంగుల విభాగం రమేష్ చౌదరి, డాక్టర్స్ వింగ్ హనుమేష్, మేధావుల ఫోరం వెంకటేశులు, బూత్ కమిటీ వింగ్ వన్నూరుస్వామి, పబ్లిసిటీ వింగ్ రవికుమార్.

శెట్టూరు మండలం..

యూత్ వింగ్ లక్ష్మణమూర్తి, మహిళా విభాగం మంజుకుమ్మ, రైతు విభాగం కె.జీవన్ గోపాల్ రెడ్డి, బీసీ సెల్ చటాకుల రామాంజనేయులు, ఎస్సీ సెల్ వై.నాగేంద్ర, ఎస్టీ సెల్ బాబు నాయక్, మైనార్టీ సెల్ మహమ్మద్ రఫీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఎం.నారాయణప్ప, స్టూడెంట్ వింగ్ నవీన్ కుమార్, పంచాయతీ రాజ్ వింగ్ నరసింహప్ప, ఆర్టీఐ విభాగం ఈ ప్రసాద్, వలంటీర్ వింగ్ వెట్టి శివన్న, వాణిజ్య విభాగం డి.రామాంజనేయులు, వీవర్స్ వింగ్ కె.హనుమంతరాయుడు, వైఎస్సార్‌టీయూసీ పెద్దింటి మంజునాథ్, అంగన్‌వాడీ వింగ్ బి.సుశీలమ్మ, కల్చరల్ వింగ్ బి.మాధయ్య, సోషల్ మీడియా వింగ్ నీరుగంటి విజయ్‌కుమార్, దివ్యాంగుల విభాగం హెచ్.మైలారప్ప, బూత్ కమిటీ వింగ్ బాబు, పబ్లిసిటీ వింగ్ పి.శ్యాంసుందర్ చౌదరి.

బ్రహ్మసముద్రం మండల కమిటీ...

బ్రహ్మసముద్రం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా ఎం.యేసేప్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మిదేవి, రైతు విభాగం అధ్యక్షుడిగా తిమ్మారెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడుగా బి.మంజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జానీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శంకర్‌నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఇస్మాయిల్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఆనంద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గొల్ల గోపీ, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా మహాలింగ, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షుడిగా తలారి గోవిందప్ప, వలంటీర్ విభాగం అధ్యక్షుడిగా మల్లేశ్వర్ బాబు, గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడిగా జనార్ధన్, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా గొల్ల గోపాల్, చేనేత విభాగం అధ్యక్షుడిగా సి. గంగాధర, అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలుగా సుమంగళమ్మ, లీగల్ సెల్ అధ్యక్షుడిగా గొల్ల తిప్పేస్వామి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా రాం దాస్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా శరణప్ప, ఐటీ విభాగం అధ్యక్షుడిగా ఉమేష్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా జీ.నాగిరెడ్డి, డాక్టర్ల విభాగం అధ్యక్షుడిగా డాక్టర్ వసంత్, మేధావులు విభాగం అధ్యక్షుడిగా గోవిందరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా హనుమంతరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడిగా శ్రీకాంత్ లను ఏకగ్రీవకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

'పొలం పిలుస్తోంది' పై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న జేడీఏ ఉమామహేశ్వరమ్మ

రాయదుర్గం: 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించాలని జేడీఏ ఉమామహేశ్వరమ్మ ఆదేశించారు. పట్టణ పరిధిలోని పైతోట గ్రామంలో ఏడీ లక్ష్మానాయక్, ఏఓ అహ్మద్‌బాషాతో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. జేడీఏ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేశారు. పంట పొలాల్ని ఆశించే చీడ పీడలు, వివిధ రకాల తెగుళ్ల, యాజమాన్య పద్ధతులపై తెలియజేశారు. రాయితీ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేరుశనగ సాగే ప్రతి రైతూ అంతరపంట వేసుకోవాలన్నారు. కంది, ఆముదం సాగు విస్తీర్ణం పెంచుకుంటే మంచిదన్నారు. కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: పంటల సాగులో మెలకువలు పాటించాలని వ్యవసాయ అధికారి మధుకర్ తెలిపారు. మంగళవారం కమలపాడు, గూళ్యపాళ్యం తదితర గ్రామాల్లో అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీఏఏలు రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలతో తెగుళ్లకు అడ్డుకట్ట

కూడేరు: ముందస్తు చర్యలతో బోరుబావుల కింద సాగు అయిన వేరుశనగలో తెగుళ్ల అరికట్టొచ్చని ఏఓ శుభకర్ రైతులకు సూచించారు. మంగళవారం అంతర గంగ, ఇప్పేరు గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్ఏ యామినీ, ఇన్సూరెన్స్ ప్రతినిధి ఎర్రిస్వామి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

ఉరవకొండ రూరల్: ఖరీఫ్‌లో సాగు చేసే వేరుశనగ, పత్తి, ఆముదం తదితర పంటలకు బీమా సౌకర్యం ఉందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం వెలిగొండ, బూదగవి గ్రామాల పరిధిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల పరిధిలో సాగు చేసిన వేరుశనగ పంట పొలాలను పరిశీలించి, పచ్చ పురుగు నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో బీమా కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్, ఆర్ఎస్‌కే అసిస్టెంట్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో వరుస చోరీలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో పట్ట పగలే దొంగలు పడి దోచుకుంటున్నారు. స్థానిక శంకరప్ప తోట వీధిలో నివాసముంటున్న సుధీర్ ఇంట్లో సోమవారం చోరీ జరిగింది. సుధీర్ స్థానిక గ్రోమోర్ ఫర్టిలైజర్స్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఇతని భార్య అనంతపురానికి వెళ్లింది. విషయం గమనించిన దొంగలు.. ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలోని రూ.40 వేల నగదు, నాలుగున్నర తులాల నల్లపూసల దండ , బ్రాస్‌లెట్ రెండున్నర తులాలు, మెడ చైన్ 3 తులాలు, చిన్న చైన్ ఒకటిన్న తులం, 4 చేతి ఉంగరాలు 3 తులాలు, 3 జతల కమ్మలు 3 తులాలు, బుట్ట కమ్మలు ఒకటిన్నర తులం , గోల్డ్ కాయిన్స్ ఒకటిన్నర తులం చోరీ ఎత్తుకెళ్లారు. బాధితుడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో సైతం ఓ మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు బైకులో వచ్చి లాక్కెళ్లారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వరుస చోరీలపై పట్టణ సీఐ యువరాజ్ మాట్లాడుతూ ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లోని వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. చోరీల నివారణకు ప్రత్యేక టీంతో నిఘాఉంచామన్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

వజ్రకరూరు: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ ఎర్రిస్వామి తెలిపారు. మంగళవారం కమలపాడు ప్రాథమి కోన్నత పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనపథకం అమలును పరిశీలించారు. అనంతరం కమలపాడు తండాలోని ప్రాథమిక పాఠశబూలను ఎంఈఓ సందర్శించారు. హెచ్ఎం లక్ష్మణమూర్తి, రామచంద్రనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంపతులకు గాయాలు

ఉరవకొండ రూరల్: కోనాపురం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి భార్యాభర్తలు మల్లిరాయుడు, భార్య ప్రసన్నలక్ష్మి గాయపడ్డారు. మంగళవారం ఉరవకొండ నుంచి కోనాపురానికి వెళ్తుండగా బళ్లారి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడ్డారు.

నివాళి

బ్రహ్మసముద్రం : పోలేపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త బసప్ప భార్య ఈరమ్మ మృతదేహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం నివాళులర్పించారు. సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, ఉపసర్పంచ్ చిన్న నీలప్ప, నాయకులు నాగేంద్రప్ప, లింగప్ప, మండల డాక్టర్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ వసంత్, మహత్మరెడ్డి, రమేష్, తలారి జయరాం, లింగన్న, డబ్బా ఆంజనేయులు, సుమిత్ర పాల్ పాల్గొన్నారు.

'నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబు'



నిరుద్యోగులతో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఏఐవైఎఫ్ నాయకులు విమర్శించారు. మంగళవారం పట్టణంలో కరపత్రాల పంపిణీ, నిరుద్యోగ అర్జీ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్, కోశాధికారి నాగయ్య మాట్లాడుతూ ఏడాది పాలనలో యువతకు ఇచ్చిన హామీపై కూటమి ప్రభుత్వం నోరు మెదపకపోవడం సరికాదన్నారు. నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అనే నినాదంతో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాము, బాలాజీ, వలి పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

ఉరవకొండ: కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ అన్నారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మోసాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నవీన్ కుమార్, అంజి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జూలై 5న జాతీయ లోక్ అదాలత్

రాయదుర్గంటౌన్: స్థానిక సివిల్ జడ్జి కోర్టులో జూలై 5న మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్, జడ్జి ఎం.రమ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కోర్టు ఆవరణలో 5న ఉదయం 10.30 గంటలకు జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించనున్నట్లు తెలిపారు. కేసుల పరిష్కారానికి న్యాయవాది ద్వారా గానీ లేదా మండల న్యాయ సేవా సమితినిగానీ సంప్రదించి, పరిష్కరించుకోవచ్చన్నారు.

రుచికరమైన భోజనం అందించాలి

బొమ్మనహాళ్: విద్యార్థినులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంఈఓ–2 హరికృష్ణ, ఎంపీపీ పెద్దన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని పరిశీలించారు. మధ్యాహ్నభోజనానికి సరఫరా చేసిన సన్న బియ్యం పరిశీలించారు. అనంతరం భోజన నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్న, నాయకులు మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

గుమ్మఘట్ట: మండలంలోని గుమ్మఘట్ట,75 వీరాపురం గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ మంగళవారం తెలిపారు. 25 నుంచి 27 వరకు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి

రాయదుర్గంటౌన్: పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని బీసీవై నియోజకవర్గ అధ్యక్షుడు గౌని ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, డీఈ సురేష్‌ను కలిసి సమస్య విన్నవించారు.

మట్టి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

బొమ్మనహాళ్: బొల్లనగుడ్డంలో ఉపాధి హామీ కింద జరిగిన మట్టి రోడ్డు పనులను ఎంపీడీఓ విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ దాస్ మంగళవారం పరిశీలించారు. పొలాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. రైతులకు ఉపయోగం ఉన్న పనులు చేయాలని అన్నారు. టీఏ గురుమూర్తి, మాజీ ఎంపీటీసీ గోపాల్ పాల్గొన్నారు.

వాహనాల వేలం

ఉరవకొండ రూరల్: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుపడిన వాహనాల వేలం ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర మంగళవారం తెలిపారు. 10 ద్విచక్ర వాహనాలు, టాటా సుమో వాహనాలు ఉన్నాయి.

ట్రిపుల్ ఐటీకి 'దుర్గం' విద్యార్థి ఎంపిక

కళ్యాణదుర్గం: పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్ది వంశీ అరుణ్ ఇడుపులపాయలోని (ఆర్‌కే వ్యాలీ) ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించాడు. పదో తరగతిలో 574 మార్కులు సాధించాడు. హెచ్ఎం గంధం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వీరశేఖర్, లీలావతి హర్షం వ్యక్తం చేశారు.

పుస్తకాల పఠనంతో మేధోశక్తి పెంపు

కూడేరు: పుస్తకాలు చదవడంతో మేధోశక్తి పెరుగుతుందని ఎంఈఓ–2 సాయికృష్ణ తెలిపారు. మంగళవారం కూడేరులోని ఎమ్మార్సీలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. పిల్లలు ఖాళీ సమయంలో కాలాన్ని వృథా చేయకుండా లైబ్రరీ పుస్తకాలు చదువుకునేలా చర్యలు చేపట్టాలని ఆయన హెచ్ఎంలకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, సీఆర్పీ రమణ, ఎమ్మార్సీ సిబ్బంది అంజనేయులు పాల్గొన్నారు.